Regd. No. H/NL 18

విడిప్రతి 40 పైసలు

శుక్రవారం 24-1-75

"ఆల్‌విటాల్"

పి. యస్. శర్మా
దాయాజీవీధి, నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు గారు

సంపుటి 47 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 4

...సందర్శించండి
రామామందిర్
ఫ్యాన్సీస్
ట్రంకురోడ్డు
నెల్లూరు

## స్వాగతం

### సింహపురీయులకు!

అట్టహాసాలూ ఆర్భాటాలూ
వద్దనుకున్నాం-
సభలూ సమావేశాలూ లేవు-
సరసహృదయులయిన మీరే
ప్రారంభకులుగా
ఈనెల 29 ఉదయం 9 గంటలకు
సూపర్ మార్కెట్ సింహద్వారం మీరాకకై
ఎదురుచూస్తూ ఉంటుంది.
మా ఈ హార్దిక ఆహ్వానం స్వీకరించి
యథోచితంగా మీకు సేవచేసే
భాగ్యం కలిగిస్తారని
ఆశిస్తూ.......

—పినాకిని కుటుంబం.

## నెల్లూర్లో
## సూపర్ యుగోదయం!

★★★

కిలో నూనె- పదిరూపాయలు!
మీకిష్టమైన సబ్బు- రెండున్నర! (దొరికితే)
మీ ఆవిడ కిష్టమైనచీర- అమ్మో! నాయనో!
మీ చంటివాడికి బొమ్మలు- కొనలేం! కొనలేం!
మీ అమ్మాయికి నగలు- నకిలీలయినా కొనాలి!

ఏం పర్వాలేదు! మరేం భయంలేదు!

మీకు కావలసిన అన్నివస్తువులూ
అన్నిరకాల వస్తువులూ సరసమైన ధరల్లో
అందించడానికీ, మిమ్మల్ని ఆనందింపజేయడానికీ
(మీతో సరసం కాదండోయ్! నిజంగానే-)

★★★

## పినాకిని సూపర్ మార్కెట్

ఈ నెల 29 తేదిన
నెల్లూరులో ప్రారంభమవుతున్నది.

# సరిహద్దులలో అపాయం

## సర్వోదయ సంస్థను రద్దుచేయకుండా ఈ రంగంలో పనిచేయడం మంచిది!

ప్రధానమంత్రి-కాంగ్రెస్ ప్రెసిడెంటు-సర్వోదయాచార్య పురుషుడు-కమ్యూనిస్టు పార్టీ-ఎందరో మహానుభావులు, అందరికీ వందనములు. జయప్రకాశ్ నిజ స్వరూపంలో, తేజోరాశిగా ప్రజల ఎదుటకు రావడానికి వీరందరు సహాయపడుతున్నారు. రాజకీయాలలో ఎందరున్నా, గాంధీజీవంటి నీతిపరుడు లేడని దేశం కొత్తై కూసింది. పర్యవసానం: ప్రత్యక్ష రాజకీయరంగాన జె. పి. అవతరణ. ఈయన వెంట చివరంటా ఎవరు వుంటారో, మధ్యలో

□□ చుండి జగన్నాథం □□

ఎందరు జారిపోతారో కాలమే నిర్ణయిస్తుంది. గాంధీజీ వెంట ఎందరు వచ్చారు, ఎందరు దారిలో తప్పుకున్నారు, ఆఖరువరకు ఎవరు నిల్చినారు-దీనికంతకూ చరిత్రే సాక్ష్యమిస్తున్నది. అట్లే, నేటి మన అపర గాంధీమూర్తి విషయంకూడా! ఇతడు, నిర్భయుడు, నిరాడంబరుడు, నిష్కాముడు, జితేంద్రియుడు, అజాత శత్రువు.

అతణ్ణి ఎదిరించే శక్తులన్నీ అతడి శక్తిని పెంచడానికే ఉపకరిస్తున్నవి. అందువలన ఆయన విహితులకూ, విరోధులకూ మనం కృతజ్ఞులం. రాగద్వేషాలకిక తావులేదు. జరగవలసినపని జరుగుతూనే వున్నది.

* * *

దేశంలో ఇక ప్రజాస్వామికం లేదని చింతించవలసిన పనిలేదు. రెండు రాజకీయ శక్తులు ఒకదానికొకటి ఢీ కొంటున్నవి. బాహాటంగా ఒకర్నొకరు విమర్శించుకుంటున్నారు. ఇకపోతే మన సరిహద్దు లోనే మనకు అపాయం ఎదురవుతున్నది. నాగాలు, అస్సామీపర్వతేయులు, ఇప్పుడు మైజోలు విద్రోహులై తిప్పలు పెడు

తున్నారు. జయప్రకాశ్, అరామ్, స్కాట్ ఇత్యాదులు నాగాలలో కృషిచేసి కొంత సాఫల్యం పొందినారు. జె. పి. ఉద్యమంలో చేరని సర్వోదయ కార్యకర్తలు ఆ ప్రాంతానికి వెళ్ళి నిర్మాణాత్మకంగా, భారత ప్రభుత్వ సహాయంతో పాటుబడితే ఫలితం రాకమానదు.

మనదేశంలో పవర్‌లోవున్నవారెవరు వారికంటికి ఆనడంలేదు. పవర్-నిరపేక్షులైన సర్వోదయ సేవకులు ఈ క్షేత్రంలో ఎంతైనా ఉపకరించగలరు. అందువలన సర్వోదయ సంస్థను రద్దుచేయక, జె.పి.తో వెళ్ళదలచుకొని వారినందరిని స్వచ్ఛమైన పక్షము క్రియులుగా గుర్తించి, దేశానికి అపాయకరమైన ప్రాంతాలలో నిర్మాణాత్మకమైన కృషికై పంపించడం మంచిది. అది ఉభయతారకంగా వుంటుంది. ఇటు జె. పి. పోరాటం, అటు సరిహద్దున నిర్మాణం రెండూ జలవడగలవు.

* * *

తకరార్ అనేది వస్తే, దేశంలోపల గాని, ప్రపంచాన గాని త్వరగా పరిష్కారం కాదు. ఉదా: రష్యా-అమెరికాల పేచీ. ఈ రాజ్యాలు ఒకర్నొకరు నాశనం చేయగల అణుశస్త్రశక్తిని దగ్గర వుంచుకుని, నిర్భయంగా (!) ఒండొరులతో ఒడంబడినవి. తీవ్రవాదులకు (ఇరుపక్షాలలోనూ) ఇది సంతృప్తిని కలిగించలేదు. జనప్రతికి సమాధానమార్గమే సర్వనాశన నివారణి గనక అదే శరణ్యమని అగ్రరాజ్యాలు రెండూ తీర్మానించుకున్నవి. అది లగాయతు ఉభయపక్షాలు కలిసి ఇతర సీమల వృద్ధికై పాటుబడవలసి వుండెను. కొంతవరకు రెండుపక్షాలు ఆదారిన నడచినవి. కాని, అంగుపకట్టిన బట్టలు గదా! వెనకటిగుణములు మానలేక, ఒకరికంటె ఒకరు పై చేయి అక్కడక్కడా పలుకుబడి సంపాదించుకుందామని ప్రయత్నించినది. పేచీ మళ్ళీ మొదలు.

అట్టి వాతావరణంలో, పేపరతుగా రష్యాతో హాయిగా వాణిజ్యం నడపడానికి అమెరికాలోని పలుకుబడిగల శక్తులు అంగీకరించలేదు. అమెరికా పరిపాలకవర్గానికి ఏమీ తోచలేదు. అంతట వారికొక ఆలోచన తట్టింది. యూదులెక్కడవున్నా తమకు ఆప్తులనేభావం అమెరికాలోని ప్రజాపక్షాలలో వున్నది; కావున వారికి తృప్తికలిగించే షరతును పెడితే, ఆక్షేపణ రాదనిభావించి, రష్యాతో స్వేచ్ఛగా-అమిత అనుకూలమైన పద్ధతిలో వాణిజ్యానికి అమె

—కొరవ 11వ పేజీలో

# ఉన్నాలరాయి—

### ★ తిమ్మారెడ్డి పొరపాటు చేశాడు!

### ★ పిసిసి నోటీసులు క్రమశిక్షణ మానాన్ని తీస్తున్నాయి!

తిమ్మారెడ్డిగారు తప్పచేశారు. రైతు, భూమి అంటే ఆయనకు కొన్ని నిర్దిష్టమైన అభిప్రాయాలున్నాయి. వాటికి సంబంధించి కాంగ్రెస్‌నుంచి ఆయన నిష్క్రమించినా, ఆయన కాంగ్రెస్‌నుండి తొలగింపబడినా గౌరవంగా, ప్రతిష్ఠాకరంగా వుండేది. అందువల్లనే తిమ్మారెడ్డిగారు కాంగ్రెస్‌కు రాజీనామా యిచ్చారంటే, దాన్నొక సంఘటనగా ఎవరూ గుర్తించలేరు.

తిమ్మారెడ్డిగారు జయప్రకాష్ ఉద్యమంలో చేరారు. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా, కాంగ్రెస్ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా తిమ్మారెడ్డిగారు చెప్పే కారణాలు, అవి నీతులు, నిరంకుశ పరిస్థితులు ఈనాటే కొత్తగా వచ్చాయా; తాను మంత్రిగా వుండగా కూడా వుండినాయా అనేది ప్రశ్న. ఈ ప్రశ్నకు తిమ్మారెడ్డిగారు సమాధానం చెప్పలేరు. తనకు మంత్రిత్వం రాలేదు

యథార్థవాది

కాబట్టి, ఆ అక్కసునల్ల కాంగ్రెస్ వీడారని ఎవరైనా అంటే, దానికి తిమ్మారెడ్డిగారు చెప్పతగిన సమాధానం ఏమీ వుండదు. తన ఆత్మను చంపుకొని, తన అభిప్రాయాలను అణచుకొని, తన నోరు కట్టేసుకొని ఇంత కాలం వుండగలిగిన తిమ్మారెడ్డిగారు ఇప్పుడు తొందరపడడం; అవకాశవాది

—కొరవ 11వ పేజీలో


## రైతులకు శుభవార్త

మావద్ద 'బేయర్', 'షావాలెస్', 'తాతా' కంపెనీలవారి

అన్నిరకములైన తెగుళ్ళమందులు సరసముగా విక్రయించబడును.

స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు బాడుగకు ఇవ్వబడును.

ఫ్యాన్సీ సామగ్రి సరసముగా దొరకును.

**నారసింహా ఫర్టిలైజర్స్**

నార్త్ రాజుపాళెం

ఫోన్ : 23 — కొడవలూరు.



## శుభవార్త

జీవితములో సంతోషము పొందండి!

వివాహమైనతరువాత స్త్రీని పూర్తిగాతృప్తిపరచలేక బాధపడువారు (ఏలనగా) నరముల బలహీనత, యింద్రియనష్టము, ఇంద్రియపుష్టిలేనివారు, పురుషత్వముతక్కువ, శీఘ్రస్ఖలితము, దురలవాట్లవలన అంగము చిన్నదై బిగితగ్గిపోవుట ఇటువంటి వ్యాధులలో అన్నివిషయములలో వెనుకబడి కృశించినవారు డాక్టర్స్ సెక్స్‌స్పెషలిస్టు చౌదరిగార్లు 70 సం॥నుండి వంశపారంపర్యముగా పేరుపొందుచూవస్తున్నవారు మన నెల్లూరుపట్టణములో 13 సం॥గా నడుపబడుచున్న డా. సూరజ్ చౌదరి డిస్పెన్సరీకి విచ్చేసి వారి అమూల్యమైన చికిత్సలను పొందండి. అవసరమైనచో యంత్ర పరికరములద్వారాకూడా చికిత్స చేయబడును.

**సూరజ్ చౌదరి డిస్పెన్సరి** మదీనా వాచ్‌కంపెని ప్రక్కన ట్రంకురోడ్డు – నెల్లూరు.







సుఫల 15:15:15

అన్ని రకముల పంటలకు, అధిక దిగుబడి మరియు సంకరజాతి వంగడములకు సరియైన సంకీర్ణ రసాయనిక ఎరువు-

**సుఫల 15:15:15**




యూరియా

ఎఫ్. సి. ఐ. డీలర్లు మరియు కోపరేటివ్ సొసైటీల ద్వారా విక్రయించబడును.

మార్కెటింగ్ విభాగము

FCI

**ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.**

(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)

ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్

6-10-173, ఫతేమైదాన్‌రోడ్, హైదరాబాద్-500 004

सुफला

# భూపరిమితుల చట్టంలో ట్రిబ్యునల్ కీలకపాత్ర-భవిష్యత్ పరాధీనాలు, పరిహారం వగైరా

భూపరిమితుల చట్టం అమలుపరచడంలో ముఖ్యమైనస్థానం ట్రిబ్యునల్‌కు యివ్వబడింది. డిక్లరేషన్ దాఖలు చేయవలసింది ట్రిబ్యునల్ వద్ద. ఇచ్చిన డిక్లరేషన్ సరిగావున్నదా లేదా అని నిర్ణయించవలసింది ట్రిబ్యునలే. ఎవరికమొత్తం విస్తీర్ణము ఎంత వుంది, అది గరిష్టపరిమితికిమించి వున్నదా లేదా అనే విషయాన్ని తీర్మానించేది ట్రిబ్యునలే. ఎవరు ఎంతభూమిని ప్రభుత్వానికి స్వాధీనం చేయవలసింది, స్వాధీనంచేసేభూమి ప్రభుత్వం పొమ్మకొన

**శ్రీ పి. వి. రమణారెడ్డి**

తగి వున్నదాలేదా అనే విషయాన్నికూడా ట్రిబ్యునలే తీర్మానించవలసి వుంటుంది. పూర్వం రైతుచేసివున్న పరాధీనాలు చెల్లేది లేనిది సైతం ట్రిబ్యునలే నిర్ణయిస్తుంది. వరుసలు, వివాదం విషయంలోనూ నిర్ణయం ట్రిబ్యునలుదే. ఈ విధంగా చట్టం క్రింద తీర్మానించవలసిన ప్రతి విషయము మొదట ట్రిబ్యునల్ చేయవలసి వుంది. ట్రిబ్యునల్ చేసిన తీర్మానం అప్పిలేట్ ట్రిబ్యునల్ తీర్పుకు లోబడి తుదినిర్ణయాలు పరిగణించబడుతాయి. ఈ తీర్మానాలను గురించి మామూలు సివిల్ కోర్టులలో వ్యవహరించుటకు వీలులేదు.

1971వ సంవత్సరం జనవరి 24 తేదిన కాని, తర్వాతకాని గరిష్టపరిమితికి మించి భూముల వారెవరైనా ట్రిబ్యునల్ వద్ద డిక్లరేషన్ దాఖలచేసి, తాను ప్రభుత్వానికి స్వాధీనం చేయవలసిన భూమి నిర్ణయించబడి, ఆ భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకొని, ఆ విషయాన్ని గూర్చి, అందుకుగాను చెల్లించబోయే పరిహారాన్ని గూర్చి 16 వ సెక్షన్ క్రింద నోటిఫికేషన్ చేయునంతవరకు విక్రయము, కౌలు, దానము, మార్పు, సెటిల్‌మెంటు, స్వాధీనాదు

మానము వగైరా ఎలాటి పరాధీనాలు చేయకూడదు; పంపకాలు చేసుకోకూడదు; ట్రస్టులు ఏర్పాటు చెయ్యరాదు. ఇందుకు భిన్నంగా చేసే పరాధీనాలు, పంపకాలు, ట్రస్టులు చెల్లవు. పై చెప్పిన పరాధీనాలు వగైరా కోర్టుల ద్వారా జరిగినను చెల్లవు.

ఉత్తరోత్తరా ఏవిధంగానైనా క్రొత్తగా ఆస్తిని సంపాదించుట ద్వారాకాని, స్వాధీనాదుమానంకాల ద్వారాకాని, దత్తతద్వారా కాని, భూమి యొక్క తరగతి మార్పు ద్వారాకాని, ఒక వ్యక్తికికాని, కుటుంబానికి కాని సంబంధించిన భూమి వారి పరిమితికి మించిన యెడల అప్పటినుండి అరవై రోజుల లోపల వారికి సంబంధించిన భూమిని గూర్చి డిక్లరేషన్ యివ్వవలసి వుంటుంది.

పరాధీనాలుకాని, ట్రస్టు ఏర్పాటుచేయుటకుకాని సంబంధించిన పత్రాల రిజిస్ట్రేషన్ నిమిత్తం దాఖలు చేసేటప్పుడు, తమకున్న భూమి, పరిమితికిమించదు అని డిక్లరేషన్ యివ్వవలసి వుంటుంది. ఆ విధంగా డిక్లరేషన్ యివ్వనిదే పత్రం రిజిష్టరు కాదు. పత్రం రిజిష్టరు చేసిన వెంటనే రిజిష్ట్రారు డిక్లరేషన్ కాపీని డిప్యూటీ కలెక్టరుకు పంపవలసి వుంటుంది. ఆ కాపీ చేరిన తర్వాత డిక్లరేషన్ సరియైనదా కాదా అన్న విషయాన్ని గూర్చి డిప్యూటీ కలెక్టరు విచారించవచ్చు. డిప్యూటీ కలెక్టరుకాని, ట్రిబ్యునల్ కాని ఏ పరాధీనమైనా చట్టానికి ప్రతికూలంగా జరిగినట్లు అభిప్రాయపడితే, అందును గూర్చి విచారణ జరిపి, ఆ విషయాన్ని గూర్చి తీర్మానించవచ్చు. పరాధీనం చట్ట విరుద్ధమని తీర్పులిచ్చిన పక్షంలో ఆ పరాధీనం చెల్లదు.

ప్రభుత్వం తీసుకున్న భూముల కు రొక్క రూపంగాకాని, బాండ్ల రూపంలో కాని పరిహారం యివ్వబడుతుంది. ఆ పరిహారం, స్వాధీనంచేసిన భూమిఅంతకీచట్టం అమలుకు వచ్చిననాటికి చెల్లించవలసిన శిస్తుపై ఆధారపడి వుంటుంది. అ శిస్తు

—కొరవ 8వ పేజీలో

జిల్లాపంచాయితీ చేంబర్‌సభ

# "లక్ష్మణదాసా-రంగదాసా?"

## —మంత్రిగారి ఉపన్యాసం అట్లా వుణ్ణింది!

జిల్లాలోని పంచాయతీ రాజులు, సామంతరాజులు తక్కుంగల 'అనధికార' బృందానికి ఒకానొక సంస్థవుందని, దాన్ని జిల్లాపంచాయితీ చేంబరంటారని, రాష్ట్ర పంచాయితీ చేంబరనబడే తల్లిసంస్థకిది పిల్లసంస్థఅని, దాని అధ్యక్షుడు శ్రీ అనంతక్రోవత్సలరెడ్డి అని చాలాకాలంగా చాలా మందికి తెలియదు. వేరేవాళ్ళ సంగతెందుకు? స్వాయత్తా సర్వీసెస్‌లోనే సగానికి సగం సదరుసంస్థ ఉనికి ఎరుగరంటే అతిశయోక్తికాదు. అది ఏనాడూ సభలు, సమావేశాదులు జరపడం, సభ్యులందరూ కలిసి తమ ఈతిబాధలు తలపోసుకోవడం, విన్నపాలు చేసుకోవడం వగైరాలేవీ జరిగిన దాఖలాల్లేవు. ఆమధ్య—నాలుగైదేళ్ళ క్రితంకామాల—ఎవరో ఒక మంత్రినిపిల్చి సమావేశం ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటనలిచ్చి, తర్వాత అద్దంకు ఏర్పడిందో కానీ ముగించుకున్నారు.

మళ్ళీ ఇన్నాళ్ళకు, ఇన్నేళ్ళకు—ఎన్నికలు కనుచూపుమేరలో కానవస్తున్న సమయంలో—జిల్లా పంచాయతీ చేంబరు దడదడలుగా సమావేశమైంది. 19 తేది ఉదయంనుండి సాయంకాలందాకా టౌన్‌హాలావరణం పంచాయతీ వాసనలతో గుబాళించింది. హాజరైన సభ్య సంఖ్య ఖచ్చితంగా తెలియదు కానీ, టౌన్‌హాలు కిటకిటలాడింది. దాదాపు 700 మంది వుంటారని అంచనా. షామియానా చలువపందిళ్ళు, వింతకాంతుల తోరణాలు సింగారింపులు, విందుభోజనాదికాల అతిథి

**మా విలేఖరి**

మర్యాదలు, కార్లకారులు—వీటితో ఈ మంగళమేళాలావుండివుంటే అది టౌన్‌హాల్లో ఏ పెద్దింటి పెళ్ళో అనిపించి వుండేది! వేదికైతే పూలపందిళ్ళ వగైరాల్తో అద్భుతం పెళ్ళిమంటపమే!

మరొక విశేషం—జిల్లాలోని ఎడమొగం పెడమొగంగావున్న రాజకీయవర్గ శిబిరులందరూ ఒక వేదికమీద ఆసీనులై మా బోటివారికి నేత్రానందం కల్గించడం. ఒక్క నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి వచ్చినట్లైపోయాడుకానీ, మిగతా వర్గపెద్దలందరూ ఎవాళ్ళు తగ్గ, ఒకరికొకరు మరొకరు కూడ

—కొరవ 8వ పేజీలో


# "జయ" జయ ధ్వానాలు

ఒకసారికాదు ముమ్మాటికీ
అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్
ఎందుకంటే ఇటీవలికాలంలో-

'జయ' రైతువీరులకు జయ జయ ధ్వానాలు పలికింది
'రత్న' పంట కళ్లాలలో రత్నాల రాసులు కురిసింది
'సోనా' పల్లెప్రజల మనస్సులలో పసిడి కాంతులు విరిసింది


ఒక కంకి పండేచోట రెండు కంకులు పండిద్దాం

ఎక్కువ దిగుబడినిచ్చే వంగడాలను
మన రాష్ట్రంలో 45.27 లక్షల ఎకరాల్లో పండిస్తున్నారు.
ఈ యేటి లక్ష్యం 50 లక్షల ఎకరాలు.

సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

—DIPR 269/C 3/75.

రైతాంగానికి శుభవార్త



… మంత్రి … వెంకటరెడ్డిగారిచే ప్రారంభోత్సవం జరుపబడిన మా ఫ్యాక్టరీ భవనం

# అన్నపూర్ణ ఇన్‌సెక్టిసైడ్స్ ఇండస్ట్రీస్

ఇండస్ట్రియల్ ఎస్టేట్, నెల్లూరు-4

## మా తెగుళ్ళ మందులు వాడి రైతాంగం లాభపడాలి!

మాచే తయారుచేయబడు బ్రాండు తెగుళ్ళ మందులు

- ★ బి. హెచ్. సి. 10 డస్ట్
- ★ బి. హెచ్. సి. 50 W. D. P.
- ★ మలాథియాన్ డస్ట్
- ★ కార్బరిల్ డస్ట్
- ★ డి. డి. టి. డస్ట్
- ★ ఆల్‌డ్రిన్, ఎండ్రిన్ వగైరా... వగైరా..

త్వరలో ఇతరవిధములైన వ్యవసాయక తెగుళ్ళ మందులు కూడా తయారుచేయగలమని తెలుపుకొంటున్నాము.

అన్నపూర్ణ ఇన్‌సెక్టిసైడ్స్ ఇండస్ట్రీస్‌కు మా శుభాకాంక్షలు